



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 31 జూలై 2025 పేజీలు 10


## వర్షాకాల నేపథ్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని

# ప్రతిష్టంగా అమలు చేయాలి

**కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలును క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ ఆర్.వి. కర్ణన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాదును ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ క్షేత్ర అధికారులు, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమ అమలును జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఉదయం కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహాన్, అనురాగ్ జయంతి లతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట ఆకస్మిక తనిఖీ లో భాగంగా కమిషనర్ కూకట్ పల్లి జోన్ లో ప్రధానంగా మున్సిపల్ వ్యర్థాల సకాలంలో తొలగింపు, దోమల నివారణ స్ప్రేలు (ఫాగింగ్, యాంటీ లార్వా), పార్కులు, కాలనీలు, నీరు నిలిచే ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలు, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఖైరతాబాద్ సర్కిల్‌లో అమీర్‌పేట్, పంజాగుట్ట, బేగంపేట్ ప్రాంతాలను జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కమిషనర్ వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించారు.

మిగతా 2లో

## చైతన్యనగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**కాలనీ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అతిథులను సత్కరించిన కాలనీ అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజాప్రతినిధిగా, ప్రజల మనిషిగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. 36 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన చైతన్యనగర్ కాలనీ సంక్షేమ సంగం మొదటి అంతస్తు భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మొద్దు లచ్చిరెడ్డి, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కాలనీలో వరద నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, ట్రాఫిక్ సమస్య ఉందని వీటన్నింటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో చైతన్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తిప్పర్తి జలందర్‌రెడ్డి, కార్యదర్శి చక్కటి జగదీశ్వర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, జి. సుధాకర్ యాదవ్, సుమన్‌గౌడ్, సతీష్‌గౌడ్, కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్రతీ సమస్యను

# శాశ్వతంగా పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను సంబంధిత అధికారుల సహకారంతో దశలవారీగా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

## నియోజకవర్గంలో చెరువు అభివృద్ధి

# పనులను వేగవంతం చేయాలి

**ఇరిగేషన్ అధికారులతో విప్ గాంధీ సమీక్ష సమావేశం**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చెరువుల అభివృద్ధికి,సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. బుధవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెరువుల అభివృద్ధి,సుందరీకరణ పనులపై ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని బక్షి కుంట,రేగులకుంట,

మిగతా 2లో

# ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తప్పా

## మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానిక సమస్యలపై స్పందించి ప్రశ్నించినందుకు కార్పొరేటర్ పై విమర్శలు చేయడం సరికాదని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బుధవారం అయిన మీడియాతో మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీ అనుపమ హాస్పిటల్ వెనుక భాగం రోడ్ పోయిన వర్షాకాలం లోనే రోడ్ పైన వాటర్ నిలబడడముతో కార్లు, బైకులు పాడయ్యాయని జోనల్ కమిషనర్ కి తెలుపగా స్వయముగా వచ్చి చూసి పది నెలల క్రితం నిధులు మంజూరు చేయడం జరిగినదన్నారు. నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంతో, ఎందుకు ఇంకా పనులు ప్రారంభించలేదని కార్పొరేటర్ అధికారులను ప్రశ్నించడంతో, శంకుస్థాపనకి ఎమ్మెల్యే ఇష్టపడడంలేదని తెలిపారు. ఎమ్మెల్యే వర్షాలు వచ్చినపుడు నియోజకవర్గం మొత్తం తిరిగే ఓపిక ఉంటది కానీ ఇంటి పక్కన ఉన్న సమస్యను పట్టించుకోవడంలేదని, ప్రజల కోసం అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించారన్నారు. గతంలో కార్పొరేటర్‌ను ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులు, బోనాల పండుగ చెక్స్ పంపిణీ కార్యక్రమాల్లో పక్కన పెట్టారని తెలిపారు. శంకుస్థాపనలకు సమయం ఇచ్చి కార్పొరేటర్ యూ ఎస్ ఏ వెళ్లుతున్నారని తెలుసుకొని కాన్సెల్ చేసి యూ ఎస్ ఏ వెళ్లాక శంకుస్థాపనలు చేసారని తెలిపారు. స్పోర్ట్స్ సామగ్రి జిహెచ్ఎంసి అధికారులు 150 కార్పొరేటర్ల దగ్గర నుండి లెటర్ తీసుకొని మంజూరు చేసిన సామగ్రిని ఎమ్మెల్యే తీసుకొని 25 రోజులు ఇంట్లో పెట్టుకుని కార్పొరేటర్ వచ్చే రెండు రోజుల ముందు పంచడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. డివిజన్ లో పది నెలల నుండి మంజూరైన పనులలో అన్ని కంప్లీట్ అయిపోయినాయని, రోడ్ పనులు మాత్రం మిగిలి పోయాయని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి త్వరగా రోడ్ పనులు చేయించాలని కోరారు.

# నియోజకవర్గంలో చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు, కోర్ట్ పరిధిలో ఉండడంతో సుందరీకరణ పనులకు ఆటంకం ఏర్పడిందని, దీంతో పనులలో జాప్యం నెలకొందని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల చుట్టూ స్థలాల యజమానులతో చర్చించి ఎటువంటి ఆటంకం లేకుండా పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అన్నారు. యజమానులు కూడా సహకరించి చెరువుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.చెరువులలో కలుషిత నీరు కలువకుండా చర్యలు చేపట్టాలని,చెరువు కట్టల బలోపేతం, చెరువుల పైన గ్రీన్ కవర్ పెంచడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్ ,ఈఈ నారాయణ, డీఈ నళిని, ఏఈ లక్ష్మీ నారాయణ, ఏఈ శ్రీనివాస్, ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ



కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రావణమాసం సందర్భంగా ఎల్లమ్మ తల్లికి బోనాల మహోత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల కాలనీలు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో బోనాలు తీసుకువచ్చారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి చల్లగా చూడాలని పూజించారు. అర్చక స్వాములు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ఒడి బియ్యం బోనం సమర్పించిన కైసర్ నగర్ నుండి బిహెచ్కె సొసైటీ సభ్యులు 750 కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకుంటూ బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేణు, వలి, యాదగిరి, సాజిద్, ఖయ్యూం, రెహమాన్, హిరణ్య, రాజు చారి, డ్వాక్రా మహిళలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## పేద విద్యార్థులకు వాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ వితరణ

### నలుగురు విద్యార్థులకు చదువుల నిమిత్తం లక్ష 20 వేల ఆర్థిక సహాయం

### క్లబ్ సభ్యులకు ఆదిత్య స్కూల్ చైర్మన్ డా. సుధాకర్ కృతజ్ఞతలు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ నిర్వాహకులు నలుగురు పేద విధ్యార్దుల చదు వుల నిమిత ఆర్దిక సహాయంగా పూర్తి సంవత్సరానికి లక్ష 20 వేల ఆర్దిక సహాయం అంద జేశారు. ఈ మొత్తాన్ని విధ్యార్దులు అభ్యసించే శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యానికి చెల్లించి రిసీప్ట్‌లను విధ్యార్దులకు ఇచ్చారు. అదే విధంగా పేద విధ్యార్దుల చదువు నిమిత్తం అకాడమిక్, ప్రైవేట్ పుస్తకాల కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య స్కూల్స్ అండ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ సుదాకర్ మాట్లాడుతూ ఉదార స్వభావంతో విధ్యార్దులకు సహాయం చేసిన దంపతులు సుదర్శన్, క్లబ్ ప్రసిడెంట్ కృష్ణకుమారికి ధన్యవాదాలు తెలిపారు. విధ్యార్దులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని మరికొంత మందికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిత్య స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ సరిత, చిత్తలూరి వేణుమాధవ్, రాయల శ్యాంసుందర్, బాదం జగదీష్, వాసవి వనిత ప్రశాంత్‌నగర్ క్లబ్ అధ్యక్షులు, సెక్రటరీ, కోశాధికారి పాల్గొన్నారు.

## వర్షాకాల నేపథ్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**గ్రేటర్ హైదరాబాద్ ఆరోగ్య పరిరక్షణకు ఈ నెల 29 నుంచి ప్రారంభమైన వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఆగస్ట్ 8 వరకూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ 150 వార్డులలో చేపడుతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ , సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తమ ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూస్తూ, పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## ధూమపానం మానేయాలని అవగాహన

### సెయింట్ థామస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాలీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పొగాకు వాడకం మానేయాలని కోరుతూ బుధవారం మల్కాజిగిరిలోని సెయింట్ థామస్ హై స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు సాజిబాబు ఆధ్వర్యంలో 8, 9, 10 వ తరగతికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ స్కూల్ పరిసర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ధూమపానం చేయడం వల్ల ఏర్పడే అనార్థాలను వివరించే చిత్ర పటాలతో కూడిన ఓ ఫ్లెక్సీ లో రూపొందించి విద్యార్థులు చక్కగా వివరించారు. ధూమపానం వల్ల కలిగే నష్టాలని అందరికీ వినిపించేలా మైక్ ద్వారా తెలిపారు. దూమపానం వద్దు, ఆరోగ్యమే ముద్దు' అంటూ విద్యార్థులు ఈ ర్యాలీలో నినాదాలు చేశారు.పొగాకు వాడకం వల్ల సాధారణంగా గుండె , కాలేయం, ఊపిరితిత్తులను నాశనం చేసే వ్యాధులు దరి చేరుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, సుబ్బలక్ష్మి, అరుణ, గ్లోరీ, 8,9,10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు

## పరిమితకాల ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: పవిత్రమైన వరలక్ష్మీ పండుగను పునస్కరించుకొని పండుగ వేడుకల నేపథ్యంలో ఆలోచనాత్మకంగా రూపొందించబడిన నూరుశాతం ప్రామాణికమైన ఆఫర్ లను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్ కట్ వజ్రాలు మరియు రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30 శాతం ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చని అన్నారు. అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తోందని అన్నారు. వచ్చే నెల ఆగస్టు 8వ తేదీ వరకు ఈ ఆఫర్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇట్టి ఆఫర్లపై నియమ నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయన్నారు. నూరు శాతం హెచ్ యు ఐ డి ధృవీకరణతో, పూర్తి ప్రామాణికత మరియు ట్రేసబిలిటీని నిర్ధారిస్తుందన్నారు. ప్రతి ఆభరణం కఠినమైన 28 పాయింట్ల నాణ్యత తనిఖీలకు లోనవుతుంది మరియు ప్రతి కొనుగోలుకు ఒక సంవత్సరం ఉచిత బీమా మద్దతు ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని షోరూమ్ లలో మీ నగలకు జీవితకాల ఉచిత నిర్వహణ లభిస్తుందన్నారు. అలాగే వినియోగదారులు తమ పాత బంగారం మరియు వజ్రాలు మార్పిడి చేసుకున్నప్పుడు నూరుశాతం విలువ లభిస్తుందనే హామీ ఇస్తారన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బలంగా కట్టుబడి ఉందని, మలబార్ గ్రూపు తమ లాభాలలో 5శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన మరియు మహిళా సాధికారత కార్యక్రమాలకు కేటాయించడం ద్వారా సమాజంలో స్థిరత్వ స్థాపన తమ వ్యాపార నైతికతలో ప్రధానాంశంగా భావిస్తుందన్నారు.

# డాక్టర్ సినారె జయంతిలో తెలంగాణ సినీ కళాకారులకు అవమానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ గడ్డపై ఫిలిం ఛాంబర్ లో తెలంగాణ సినిమా నటులకు అవమానము జరగడం దురదృష్టకరమని తెలంగాణ సినిమా వేదిక నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినిమా వేదిక గౌరవ అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి, అధ్యక్షుడు లారా మీడియాతో మాట్లాడారు. ఫిలిం ఛాంబర్ లో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి 94 వ జయంతి వేడుకలను తెలంగాణ సినిమా వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఫిలిం ఛాంబర్ కార్యదర్శి ప్రసన్నకుమార్ , సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పట్ల దురుసుగా ప్రవర్తించడం క్షమించరానిదిగా తెలిపారు. ఆంధ్ర సినీ నటుల ఫోటోలు పెద్దగా వేసి, తెలంగాణ కళాకారుల ఫోటోలు చిన్నగా వేయడమే కాక, నటులు ప్రభాకర్, కాంతారావు, పైడి జయరాజు ల ఫోటోలు లేకపోవడంపై ఆయన ప్రశ్నించాడని చెప్పారు. సినిరంగంలో ఆంధ్రుల పెత్తనాలు సహించేది లేదని, తెలుగు ఫిలిం చాంబర్ బదులు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్, ఏపీ సీఎం గా వ్యవహరిస్తుండడం దురదృష్టకరమన్నారు. వచ్చే జయంతి వరకు సినారే విజ్ఞాన కేంద్రం, విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రసన్న కుమార్ వెంటనే పాశం యాదగిరి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నటులను, సినిమా రంగాన్ని ఆంధ్రులు తొక్కిస్తున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతిభకు ఆర్థిక స్థితి అవరోధం కాదు

## ఆతిథ్య ఉపన్యాసంలో ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకుడు జి.సత్యనారాయణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మంచి ప్రతిభ, సాధించాలనే పట్టుదల ఉన్న వారి ఎదుగుదలకు ఆర్థిక స్థితి అవరోధం కాదు, కాబోదని ఐఐటీ హైదరాబాదులోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి. సత్యనారాయణ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సీ-సీ, సీ-హెటిరోఅటామ్ బాండ్ల నిర్మాణం కోసం సంక్లిష్ట సింథటిక్ వ్యూహాలు' అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సేంద్రీయ రసాయన శాస్త్రంలో అత్యాధునిక పరిణామాలు, ఔషధ ఆవిష్కరణలో వాటి అనువర్తనాలను ఆయన వివరించారు. పరిశోధనా వృత్తిని కొనసాగించాలని విద్యార్థులను డాక్టర్ సత్యనారాయణ ప్రోత్సహిస్తూ, గేట్, యూజీసీ-సీఐఎస్ఆర్ జేఆర్ఎఫ్, డీఎస్టీ-ఇన్ స్పైర్ వంటి జాతీయ ఫెలోషిప్ లకు అర్హత సాధించడం ద్వారా ప్రసిద్ధ సంస్థలలో డాక్టోరల్ ప్రోగ్రామ్ లను చేపట్టాలన్నారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి వల్ల ఇంజనీరింగ్, ఆంధ్రా లయోలా కళాశాలలో సీట్లు వచ్చిన చదవలేకపోయానని, దాని గురించి చింతించకుండా ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ చేరి పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా రాణిస్తున్నట్టు చెప్పారు. సేంద్రీయ రసాయన శాస్త్ర పరిణామ క్రమంతో ఆరంభమైన డాక్టర్ సత్యనారాయణ ఉపన్యాసం, వైద్యంలో అద్భుత మనిషిగా, సైన్స్ లో గుర్తింపునకు నోచుకోని డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావుతో సహా పలువురు మార్గదర్శన శాస్త్రవేత్తల సేవలను స్మరించుకుంటూ సాగింది.

తన పరిశోధనా బృందం యొక్క ముఖ్యమైన పరిశోధనలు, ప్రసిద్ధ శాస్త్రీయ పత్రికలలో ప్రచురణలను వివరించారు. పారాసెటమాల్, ఇబుప్రోఫెన్ వంటి ఔషధాల సంశ్లేషణ, ఆరిల్ కెటోన్ సంశ్లేషణ, పల్లాడియం-ఉత్ప్రేరక ప్రత్యక్ష అసిలేషన్, సుగంధ సీ-హెచ్ బాండ్ల ఎంపిక క్రియాశీలత వంటి విభిన్న అంశాలను ఆయన ఏకరువు పెట్టారు. రసాయన శాస్త్ర విభాగం సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల



నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రీమన్నారాయణ అతిథిని స్వాగతించి, సభకు పరిచయం చేయగా, రసాయన శాస్త్ర అధ్యాపకులంతా ప్రొఫెసర్ సత్యనారాయణను సత్కరించారు.

## ఫియోనా చూస్ బెటర్, ఈట్ బెటర్' ప్రచారాన్ని ప్రారంభించిన కీర్తి సురేష్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వంట నూనె ఎంపిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కీలక అంశమని మరోసారి గుర్తుచేస్తూ, ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తన తాజా ప్రచారాన్ని 'చూస్ బెటర్, ఈట్ బెటర్' నినాదంతో ప్రారంభించింది. బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఈ ఆయిల్ బ్రాండ్ వినియోగదారులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రముఖ నటి, జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను ప్రచార ముఖచిత్రంగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా విడుదలైన టీవీ ప్రకటనలో కీర్తి సురేష్, వంటలో సేంద్రీయ పదార్థాలు వాడే తానొక స్నేహితురాలి పట్ల ఓ చక్కటి సందేశాన్ని చెప్పే పాత్రలో కనిపించారు. ఆహార పదార్థాల ఎంపికలో జాగ్రత్త పడే తాను వాడే నూనెల విషయంలో మాత్రం తగిన శ్రద్ధ తీసుకోవడం లేదని గుర్తు చేస్తూ, ఆరోగ్య స్పృహకు వాస్తవిక దృష్టికోణాన్ని కలిగించేలా చెప్పిన డైలాగ్ "ఆరోగ్యంగా వండాలంటే, ఆరోగ్యమైన నూనె వాడాలి" అనే సందేశం బలంగా పలికింది. ఆమె పరిచయం చేసిన ఫియోనా ఆయిల్‌లో ప్రత్యేకమైన 'విటోప్రొటెక్ట్' ఫార్ములా ఉండటం వల్ల, ఇది సాధారణ సన్‌ఫ్లవర్ ఆయిల్ కంటే 50 శాతం అధిక విటమిన్లు అందిస్తుందని టీవీసీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా బంగే ఇండియా సేల్స్ వైస్ ప్రెసిడెంట్ మరియు సీఈఓ శ్రీ సందీప్ సింగ్ మాట్లాడుతూ "ఇప్పటి జనరేషన్‌లో పోషకాహారం పై చైతన్యం పెరుగుతోంది. అయితే, రోజువారీ వంటనూనె ఎంపికపై సమర్థవంతమైన అవగాహన అవసరం. అందుకే, గృహిణులు, కుటుంబాలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వాడే ప్రతి పదార్థాన్ని శ్రద్ధగా ఎంచుకోవాలనే సందేశంతో ఈ ప్రచారాన్ని ప్రారంభించాం. కీర్తి సురేష్ వంటి వ్యక్తిత్వాన్ని ప్రచారానికి ఎంపిక చేయడం ద్వారా, విశ్వసనీయత పెరిగే అవకాశం ఉంది" అని తెలిపారు. ఈ ప్రచారంపై స్పందించిన కీర్తి సురేష్ మాట్లాడుతూ "ప్రతి కుటుంబంలో వంటగది అన్నీ చిన్నవే అనిపించవచ్చు కానీ, అవే ఆరోగ్యపు భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. అలాంటి ప్రతి నిర్ణయాన్ని చక్కగా తీసుకునేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతోనే నేను ఈ ప్రచారంలో భాగమయ్యాను. ఇది కేవలం వాణిజ్య ప్రకటన కాకుండా, ఆరోగ్యంపై సామూహిక చింతనకు నాంది కావాలి" అని చెప్పారు. ఇదే సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, తెలుగు, కన్నడ రాష్ట్రాల్లో టీవీ, డిజిటల్, గ్రౌండ్ లెవెల్ ప్రకటనల రూపంలో విస్తృత ప్రచారం ప్రారంభించనున్నారు. 'చూస్ బెటర్, ఈట్ బెటర్' అనే వాక్యం ప్రతి ఇంట్లో వినిపించేలా ప్రణాళికలు రూపొందించామని సంస్థ పేర్కొంది. ఈ ప్రచార టీవీసీని లోవ్ లింటాస్ ఏజెన్సీ రూపొందించగా, దానికి దర్శకత్వం వహించిన ఎస్.వి. అశ్వత్థామ్ చిత్రీకరణను సిల్వెస్టర్ ఫోన్సెకా నేతృత్వంలో మలిచారు. అశ్వత్థామ్ ఫిల్మ్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. బంగే ఇండియా గ్లోబల్ వ్యవసాయ వ్యాపార రంగంలో 200 సంవ త్సరాల వారసత్వాన్ని కలిగిన బంగే గ్లోబల్ కి చెందిన సంస్థ. నూనె గింజల ప్రాసెసింగ్, నిల్వ, సరఫ రాతో పాటు, ఆహార తయారీకి అవసరమైన పదార్థాల ఉత్పత్తిలో ప్రముఖ స్థానాన్ని కలిగిన సంస్థగా విశ్వసనీయతను ఏర్పరచుకుంది.

**PASSPORT LOST**

I, Nandini Rodda D/o YADAGIRI Rodda Age 26 years, residing at Flat no 1002 Vasavi signature kphb hyd 500072
My Passport No. B6520738, issued on 12/10/2023 Passport Expiry Date 11/10/2033 On 25/06/2025, lost my passport while travelling from madhapur to kbhb to my new house shift If Any one found pls call 8897429815

## 'కణిక'సాహితీ సంస్థ సాహితీకారుల ఆత్మీయ కలయిక!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రమాదేవి ఆంగ్ల ఉపాధ్యాయిని ఆన్‌లైన్ లో కూడా ఖండాంతర వాసులకు కూడా ఆంగ్లం మెళకువలను నేర్పిస్తున్నారు. స్వత హాగా ఆమె మానవత్వం పరిమళించే మంచి కవిత్వాన్ని రాస్తున్న కవయిత్రి. కణిక సాహితీసంస్థ వాట్సాప్ గ్రూప్ సభ్యుల వార్షిక సమావేశం డ్యాన్స్ ఫిట్‌నెస్ స్టూడియో అలకాపురి లో వ్యవస్థాపక అధ్యక్షులు కవయిత్రి రమాదేవి కులకర్ణి నిర్వహణలో జరిగింది. 2018లో ఈ సంస్థ 70మంది సభ్యులతో ప్రారంభించబడింది. కరోనా కష్టకాలంలో కూడి నిలిచి గెలిచింది. 250మంది సభ్యులగా సంస్థ ఎదిగింది..కరోనా సమయంలో సభ్యులంతా సమాజసేవలో పాల్గొనడం విశేషం. గ్రూప్ సభ్యులకు ఆమె రమక్క!. ఈ ఆత్మీయ కలయికలో 50మంది గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. వ లిపె సత్యనీలిమ, రామ్ చేతన్, శ్రీనిధి, .ప్రహేలు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. మంజరి మాస్టర్, విజయక్క వారి నాట్యబృందజ గణేష వందనం భక్తిభావాన్ని నింపింది. సానుకూల దృక్పథంతో వైఫల్యాలను విజయంగా మల్చుకోవాలని రమాకులకర్ణి పేర్కొన్నారు. సెల్ఫ్ లవ్, ఆత్మగౌరవం ముఖ్యమని ఆమె అన్నారు. దాస్యం సేనాధిపతి ప్రసంగం స్ఫూర్తిని పంచింది. శ్రీసుధా కొలచన పాలొన్నారు. పరిచయాలు. సాహితీ కవిత్వ, కతా చర్చలు, సేవా కార్యక్రమాల ముచ్చట్లు అపంతరం ఆహ్వానితులందరినీసంస్థ ఆత్మీయంగా సత్కరించుకుంది. ఈ మొత్తం కార్యక్రమాన్ని రమాకులకర్ణి నిర్వహించారు.

## కాబోయే తల్లుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అంకుర హాస్పిటల్ ప్రారంభించిన 'ప్రెప్ అండ్ పుష్' కార్యక్రమం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రసూతి సేవలలో ప్రత్యేకత కలిగిన అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, గర్భిణీ మహిళల ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, అవగాహనతో నడిపించేందుకు 'ప్రెప్ అండ్ పుష్' అనే నూతన విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లోని తమ ఆధునిక హాస్పిటల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమం నాలుగు విభాగాలుగా నిర్మించబడి, గర్భధారణ ప్రారంభ దశ నుండి ప్రసవానంతర సంరక్షణ వరకు తల్లులకు సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందించనుంది. మొదటి దశలో శ్వాస వాయు నియంత్రణ, శరీర భంగిమలు, విశ్రాంతి పద్ధతులపై అవగాహన పెంచుతారు. రెండవ దశలో ప్రసవం మీద అపోహలను తొలగించి, ప్రతి దశ వివరించబడుతుంది. మూడవ దశలో మానసిక బలాన్ని పెంపొందించేందుకు నిపుణుల సలహాలు, కౌన్సెలింగ్ అందించబడుతుంది. చివరి దశలో ప్రసవానంతర శరీర కోలిక, శిశు సంరక్షణ, చనుబాలివ్వడం వంటి అంశాల్లో తల్లులకు మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు మాట్లాడుతూ "తల్లులకు అవగాహన కల్పించడం ద్వారా మేము శారీరకంగా మాత్రమే కాక, భావోద్వేగంగా కూడ మద్దతు అందించాలనుకుంటున్నాం. మాతృత్వం ఒక ప్రయాణం... దానికి తగిన జ్ఞానం అవసరం. అందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించాం" అని తెలిపారు. తల్లులకు శక్తినిచ్చే, ధైర్యాన్ని కల్పించే ఈ కార్యక్రమం ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంతో ప్రారంభమై, త్వరలో ఇతర నగరాల్లోని అంకుర హాస్పిటల్స్‌లోనూ ప్రారంభించనున్నారు. భావోద్వేగం, శారీరక సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇది ఒక సమగ్ర మాతృత్వ కార్యక్రమంగా నిలవనుంది.

IN THE COURT OF THE HON'BLE PRINICIPAL JUNIOR CIVIL JUDGE, CUM-XI ADDL JUDICIAL MAGISTRATE FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR
OS.NO. 424 OF 2025
BETWEEN:
Smt. Gunti Sunitha & 2 others ...PLAINTIFFS
AND
1. The Thasildhar, Rajendranagar Mandal, Ranga Reddy District, State of Telangana.
2. All concerned. ...DEFENDANTS
It submitted that I have filed the above suit for declaration of legal status of heirs of late Gunti Yadaiah S/o Late Gunti Ramaiah against All concerned ( Defendant No.2), the said Suit is posted for Your appearance on 25-08-2025 at 10:30 A.M. if you (All Concerned) don't appear in persons/s or through Your Advocate on the said Date, the case will be heard and determined in your absence.
(BY THE ORDER OF COURT)
P. Hari Prasad Reddy,
M. Sudharshan,
Advocates
Off: H.No.4-6-97, Rambagh, Attapur, Rajendranagar, Muni -circle, Hyderabad-48.
Cell No.:8019500540

# సింగిరెడ్డి నారాయణరెడ్డికి ఘన నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్: సాహితీవేత్త, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మానవతావాది డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి 94 వ జయంతి ని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగమా ఆధ్వర్యంలో కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు అధ్యక్షతన నారా యణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమకాలీన కవులను ప్రభావితం చేస్తూ అనుమాజీపేట నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు దాకా ఎదిగిన నారాయణరెడ్డి వ్యక్తిత్వం మహోన్నత హిమగిరి శిఖరం అని కొనియాడారు. ఓ తెలుగు విభాగం అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నారాయణరెడ్డి స్థానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, తెలుగు అధ్యాపకులు వెంకటలక్ష్మి, గంజి శశిధర్, మల్లేశం, యాదయ్య, అర్థశాస్త్ర అధ్యాపకులు రమాదేవి, లైబ్రరీ దుర్గాప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

**పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, అభిమానులు**

**వృద్ధాశ్రమంలో అన్నదానం, దుప్పట్లు పంపిణీ**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిలి సుధాకర్యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డి, బిఆర్ఎస్ బిఎన్రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్రెడ్డి, నాయకులు అనిల్ చౌదరి,శశిదర్రెడ్డి, సుమన్గౌడ్, అరుణ్, మణిదీప్ల, జతిన్ యాదవ్, నితిన్ యాదవ్లతో పాటు పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుధాకర్ యాదవ్కు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజును పురస్కరించుకొని సుధాకర్యాదవ్తో పాటు ఆయన అభిమానులు వనస్థలిపురంలోని ఫ్రీ ఓల్డేజ్ హోమ్లో వృద్దులకు అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా హంగు ఆర్భాటం కాకుండా సమాజ హితం కోరుతు పేదలు, అనాధలకు సేవ చేయాలన్న సంకల్పంతో వృద్దులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టానన్నారు. సమాజంలోఎంతో మంది పేదలు, అనాధలు ఉన్నారని వారికి తమ వంతు బాధ్యతగా సహాయ సహకారం అందించాలన్న సంకల్పంతో అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టానని సుధాకర్ యాదవ్ తెలిపారు. పుట్టిన రోజుల పేరుతో హంగు ఆర్భాటం కాకుండా పేదలను ఆదుకోవడానికి తమ వంతు సహకారం అందించాలని తద్వారా మనకు మానసిక సంతృప్తి దక్కుతుందని సుధాకర్ ఆకాంక్షించారు.

## వెట్టి చాకిరి కార్మికుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఫిబ్రవరి 9ను వెట్టి చాకిరి విముక్తి దినంగా ప్రకటించిన ప్రభుత్వం



సోమాజిగూడ /మేజర్ న్యూస్:2 ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో "దివే టు ఫ్రీడం" రాష్ట్ర సదస్సు హైదరాబాద్లో జరిగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య ప్రకటనలు చేశారు. 8069434343 అనే టోల్ ఫ్రీ హెల్ప్లైన్ నంబర్ను ప్రారంభించి, బాండెడ్ లేబర్ ఫిర్యాదుల స్వీకరణకు అందుబాటులో ఉంచారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి లభిస్తుందని వెల్లడించారు. ఇకపై ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవంగా రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 200కి పైగా వెట్టిచాకిరి బాధితులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ నటి అమల అక్కినేని మాట్లాడుతూ, బాధిత మహిళలకు తన పూర్తి మద్దతు ఉందన్నారు. వెట్టి చాకిరీ కార్మికులపై పెను దృష్టి సారించిన ఈ సమావేశంలో, తెలంగాణలో ఇటుక బట్టీలు, చేపల పరిశ్రమ, వ్యవసాయ రంగాలలో కొనసాగుతున్న బలవంతపు కార్మిక వ్యవస్థపై బాధితులు తమ అనుభవాలు పంచుకున్నారు. వెట్టి కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపట్టిందనీ, చట్టపరమైన సహాయం, పునరావాసం, మరియు మానవీయ సహకారంతో బాధితులకు బలాన్ని అందించేందుకు కార్యాచరణ ప్రణాళికలు వేయడం ప్రారంభమైనట్లు పేర్కొన్నారు.

# సాధుల్లానగర్లో సమస్యలు పరిష్కరించాలి

**ఉషశ్రీ**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ సాధుల్లానగర్ బస్తీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం బీఆ రఎస్ సీనియర్ నాయకురాలు ఉషశ్రీ ఆధ్వ ర్యంలో స్థానికులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాలు, పారిశుద్ధ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ళు, పెన్షన్లు అందేలా చూడాలని, మహిళా భవ నం నిర్మించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సమ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో పర్వీన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## హిందూమతం నిత్యనూతనం!!-గోపాలకిషన్ జోషి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సాహితీదిగ్గజం చిలకమర్తి నరసింహం పంతులు తొలినవల రామచంద్ర విజయం పై రామచంద్ర విజయము సమాలోచన -శీర్షికతో 1979లో తాను చేసిన ఎం ఓ ఎల్ కోసం చేసిన పరిశోధన పుస్తకాన్ని సిటీసెంట్రల్ లైబ్రరీకి అందించారు యజుర్వేద పండితుడు, ఓరియంటల్ విద్యాసంస్థ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోపాలకిషన్ జోషి . మన సంస్కృతి సంప్రదాయలు గొప్పవని ఆయన అన్నారు. కాలానుగుణంగా కొన్ని సంస్కారాలు మారుతూ ఉంటాయని , మన సంస్కృతి సజీవ నదిలాంటిదని, మారుతూ మార్చుతూ నిత్యనూతనంగా ఉంటుందని గోపాలకిషన్ జోషి పేర్కొన్నారు. సనాతనం, నిత్యనూతనమైనది కనుకనే హిందూమతం వర్ధిల్లుతుందని , తిరుగులేదని ఆయన అన్నారు. గ్రేడ్ 1 లైబ్రేరియన్ మాధవరం సుబ్బలక్ష్మి, సీతామహాలక్ష్మి లకు పండితుడు జోషి కృతజ్ఞతలు తెలిపారు.

## బిషప్ భాస్కర్ మూలకాలకు అత్యున్నత నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత్ బైబిల్ కాలేజ్ (బీబీసీ) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు మేనేజర్ గా బిషప్ భాస్కర్ మూలకాలనియ మించారు. ఈ మేరకు బీబీసీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ లు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బిషప్ భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో తీసుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన అన్నారు. విభేదాలను, పరిష్కరించి అందరిని సమన్వయం చేసుకుంటూ కాలేజ్ అభివృద్ధి కి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన బీబీసీ బోర్డు సభ్యులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నగరంలో కళాధర్

## మరో నూతన స్టోర్ ప్రారంభం



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలో 60 ఏళ్లుగా నమ్మకమైన ఎథ్నిక్ వేర్ బ్రాండ్. కళాధర్ వ్యాపారాన్ని విస్తరిస్తూ తాజాగా నగరంలో కొత్త స్టోర్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేవలం రెండు నెలల వ్యవధిలోనే హైదరాబాద్లో కళాధర్ రెండు కొత్త స్టోర్లను ప్రారంభించిందన్నారు. నూతన స్టోర్ చాలా ప్రత్యేకమైనది ఎందుకంటే దీన్ని పూర్తిగా రెడీమేడ్ ఎథ్నిక్ ఫ్యాషన్ కోసమే కేటాయించారన్నారు. ఈ స్టోర్లో, రెడీమేడ్ సల్వార్ సూట్లు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా,పలు స్టైల్స్,అన్ని సైజుల్లో లభించే డిజైనర్ బ్లౌజ్లు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పిల్లల కోసం ఇంట్లోనే డిజైన్ చేసిన,రంగురంగుల ప్రత్యేక దుస్తుల కలెక్షన్ కూడా ఉంది. నేటి ఆధునిక, బిజీ లైఫ్స్టైల్తో ఉన్న కొనుగోలుదారులకు, ఈ స్టోర్ ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ఇది సంప్రదాయాన్ని,స్టైల్ను ఒకేచోట కలగలిపి, ఎవరినైనా ఆకట్టుకునే దుస్తులను అందిస్తుందన్నారు. ఇందులో ప్రత్యేకంగా ఎంపిక చేసిన రెడీమేడ్ కలెక్షన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. నేడు, కళాధర్ బ్రాండ్కు నాయకత్వం వహిస్తున్నది రెండో తరం వ్యాపారవేత్త అయిన కళాధర్ రచబతుని అని అన్నారు. కళాధర్ ప్రయాణం 60 ఏళ్ల క్రితం ఒక చిన్న పల్లెటూరులో మొదలైందని అన్నారు. కళాధర్ ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్లో 10 కి పైగా స్టోర్లను నడుపుతోందన్నారు. వెబ్సైట్, వీడియో కాల్ షాపింగ్ ఎంపికల ద్వారా డిజిటల్ రంగంలోనూ తమ ఉనికిని పెంచుకుంటోందన్నారు.

# బాక్సింగ్‌లో రాణిస్తున్న 'రేణుశ్రీ'


SAI
ASMITA KHELO INDIA
खेल से ही है पहचान
KID NO. WSAB270F11
SL NO. AWAT 098
ASMITA WUSHU LEAGUE 2025-26
Certificate of Merit/Participation
This is to Certify that Mrs. K. RENUSREE
D.O.B. 04-09-2012 Daughter of K.CHANDRASHEKHAR
has Secured / Participated —— In (Sanshou / ~~Taolu~~) ——
in Khelo India Women's Wushu City League 2025-26 On 27th July 2025, At Chavan Funtion Hall, Sangareddy Town, Telangana
DR. S.R. PREM RAJ, PRESIDENT, AMATURE WUSHU ASSOCIATION OF TELANGANA
ABDUL OMER, GENERAL SECRETARY, AMATURE WUSHU ASSOCIATION OF TELANGANA
Mayank Srivastava, Deputy Director General, SAI




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ కు చెందిన చంద్ర శేఖర్ కుమార్తె రేణుశ్రీ. రాజధా ని స్కూల్ లో 9వ తరగతి చదు వుతుంది. ఈ నెల 27 వతేదీన సంగారెడ్డిలో నిర్వహించిన 'కేలో ఇండియా సిటీ

48 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించిన రేణుశ్రీ



ఉష్ ఉమెన్స్ లీగ్ 2025-2026 అండర్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో 48 కేజీల కేటగిరికి రేణుశ్రీ ఎంపికై నారు. ఈ పోటీలో ఆమె గోల్డ్ మెడల్ సాధిం చారు. ఈ మేరకు బుధవారం మల్కాజిగిరి లో ఏర్పాటు చేసిన సమావేశంలో రేణుశ్రీ తండ్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ , మాది సాధారణ మధ్య తరగతి కుటుంబం. వినా యక్ నగర్ లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటూ నా కూతురు రేణుశ్రీని చదవించు కుంటున్నాం. ఆమెకు చిన్ననాటి నుండి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ప్రొత్సహించాం.

ఇందులో భాగంగానే ఆమె ఎంతో ఆసక్తి కన బరచడంతో బాక్సింగ్ లో చేర్పించామని చెప్పారు. రేణుశ్రీ చదువుతో పాటు ఎంతో శ్రద్ధతో బాక్సింగ్



నేర్చుకుని రెండింటిలోనూ రాణిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. బాక్సింగ్ లో రాణించాలంటే మంచి కోచ్, మంచి డైట్ ఫుడ్ తీసుకోవాల్సి ఉంటుంది. రేణుశ్రీ లాంటి ఆణిముత్యాలకు తల్లిదండ్రుల తో పాటు ప్రభుత్వ ప్రొత్సహం కూడా అన్ని విధాలుగా అవసరమవుతుంది. చిన్న నాటి నుంచే బాక్సింగ్ లో రాణిస్తున్న రేణుశ్రీ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ పోటీలలో పాల్గొని, మరింతగా రాణించాలని, బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆమె మరెన్నో విజ యాలు సాధించాలని తండ్రిగా ఆ దైవం ఆమె కు ఆ శక్తియుక్తులను, బుద్ధి బలాన్ని ప్రసాదిం చాలని కోరుకుంటున్నానని చంద్రశేఖర్ అన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనారిటీ సమావేశం

- దివంగత మాగంటి గోపినాథ్‌కి నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో మైనారిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం మొహమ్మద్ మొహిద్ నివాసంలో జరిగింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపినాథ్ కి నివాళులు అర్పిస్తూ, సంతాపం తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గోపినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అలీ మాట్లాడుతూ సునీత కి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఆమెను గెలిపించేందుకు మేమంతా కృషి చేస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ గారు, డివిజన్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో మహిళా శక్తి ప్రతిభా ప్రదర్శనగా జైపూర్ మార్మోగింది



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : రాజస్థాన్ సంస్కృతికి ప్రతిరూపమైన తీజ్ పండుగ జైపూర్ నగరాన్ని ఒక అద్భుత సాంస్కృతిక వేదికగా మార్చింది. మహిళ మహిమను ప్రతిబింబించే ఈ వేడుకలు ఈసారి వినూత్నంగా, సంప్రదాయానికి కొత్త పుంతలు తొక్కినట్టుగా సాగాయి. ఉపముఖ్యమంత్రి దియా కుమారి నేతృత్వంలో పండుగ నిర్వహణ పూర్తిగా మహిళల చేతిలోనే జరిగింది. శోభాయాత్రల నుంచీ, కళాప్రదర్శనలదాకా, ఆరతుల నుంచీ వాణిజ్య ప్రదర్శనలదాకా ప్రతిదీ మహిళల చుట్టూ తిరిగింది. సిటీ ప్యాలెస్ నుంచి ప్రారంభమైన తీజ్ శోభాయాత్ర త్రిపోలియా గేట్, చిన్న చౌపాడ్, చోగన్ మైదానం మీదుగా పాంద్రిక్ ఉద్యానవనంలో ముగిసింది. అలంకరించిన ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, బగ్గీలు, వందల మంది కళాకారులు, ముఖ్యంగా మహిళా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలిసారిగా మహిళా పూజారులు తీజ్ మాతకు ఆరతులు ఇచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తలు నిర్వహించిన ఫెయిర్, డ్రోన్‌ల ద్వారా పుష్పవర్షం, 200కి పైగా ఎల్ఈడి స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
పాంద్రిక్ ఉద్యానవనంలో మహిళల హస్తకళలు, లహరియా వస్త్రాలు, మట్టి కళలు, పర్యావరణ ఉత్పత్తులు ప్రత్యేకంగా ప్రదర్శించబడ్డాయి. ఘూమర్, కాళ్‌బేలియా, భావాయి, కథక్ నృత్యాలు, సాంప్రదాయ ఊయలలు, మెహందీ స్టాళ్లు, స్థానిక వంటలు ఈ సంబరానికి మరింత చక్కదనం జతచేశాయి.
ఈ సంవత్సరం తీజ్ పండుగ సంప్రదాయాలకు కొత్త ఊపిరి ఇచ్చింది. మహిళా శక్తికి, సమానత్వానికి, సాంస్కృతిక వారసత్వానికి అంకితమైన ఈ పండుగ ద్వారా జైపూర్ మరోసారి తన భౌగోళికాన్ని కాదు, తన ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసింది.



జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి జూబ్లిహిల్స్ నియోజకవర్గ సమస్యల గురించి చర్చించిన మాగంటి వజ్రనాథ్..మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## బీసీల ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో ఆగస్టు 11న తలపెట్టిన ధర్నాను బీసీలు విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో తీర్మానించిన బీసీల రిజర్వేషన్లు బిల్లును, రాష్ట్రపతి వద్ద బిజెపి పెండింగ్ లో పెట్టి బీసీలకు తీరని ద్రోహాన్ని చేస్తుందని ఆవేదన చెందారు. బీసీల ద్రోహిగా మారిన బిజెపికి బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ చలో ఢిల్లీకి పిలుపునివ్వడం చారిత్రాత్మకం అన్నారు. తెలంగాణలో జీరో పర్సంటేజ్ ఉన్న వ్యక్తులకు బిజెపి అధ్యక్ష పదవిని ఇచ్చి, 56% ఉన్న బీసీలకు ద్రోహం చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన 42 శాతాన్ని 9వ షెడ్యూల్లో పెట్టే వరకు బిజెపిని వదలమని అన్నారు. మండల కమిషన్ సిఫార్సును సైతం అమలు చేయాలని కోరారు. బీసీలకు అన్యాయం చేస్తే బిజెపి కేంద్ర మంత్రులను, ఎమ్మెల్యేలను తెలంగాణలో అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నేతలు విలాస్ యాదవ్, అమర్ యాదవ్, మహేష్ యాదవ్, తెనుగు రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీలో 21 లక్షలతో ఓపెన్ జిమ్ ప్రారంభం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి బృందావన్ కాలనీ అభివృద్ధిలో భాగంగా కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరియు రోడ్ నెం.10 లో నిర్మాణం పూర్తైన సీసీ రోడ్డును బుధవారం కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృందావన్ కాలనీ అభివృద్ధి కోసం రూ.1.60 కోట్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ నిధుల%శ్రీశీ% భాగంగా 2, 3, 5, 6, 9, 11, 12, 13, 14, 15 లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే అట్టి పనులు ప్రారంభం కాలు ఉన్నాయని తెలిపారు. డివిజన్లో జరిగే ప్రతి అభివృద్ధి పని ప్రజలు చెల్లించే పన్నులతోనే జరుగుతాయని అన్నారు. నేను అనేక సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తూ అభివృద్ధికి నోచుకోని రోడ్లపై తీవ్ర ఇబ్బందులకు గురై, అట్టి రోడ్లను నా చేతుల మీదుగా నిర్మాణం చేపట్టి ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ "రోడ్లపై చెత్త వేస్తే జరిమానాతో పాటు కరెంటు కనెక్షన్ డిస్కనెక్ట్ చేస్తాం" అని తెలిపారు. చెత్త రోడ్లపై వేయడం వల్ల మీతో పాటు ఇతరుల ఆరోగ్యానికి హాని కలుగుతుంది" అని వివరించారు. ఈ అభివృద్ధి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాస్కి గౌడ్ , జిహెచ్ఎంసి అధికారులకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఛత్రపతి రావు,మిర్చి టింకు, నరేష్ కుమార్, అశోక్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, ఉమేష్ నాయకులు, శ్రీనాథ్ రావు,ప్రవీణ్ రెడ్డి, రోహిత్, శ్రీధర్ గౌడ్, వసంత, యశ్వంత్, శ్రీకాంత్, మహేశ్వరి, సంతోష్,అనసూయ, జ్యోతి రెడ్డి, విష్ణు, అమీర్, సుధీర్ రెడ్డి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ...



ముషీరాబాద్ మే జెర్ న్యూస్ :శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఆవరణలో నూతన షెడ్డు నిర్మాణం భూమి పూజ లో పాల్గొన్న గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ ఆర్ టీ సి క్రాస్ రోడ్స్ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణం కొరకు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ , మాజీ ఎం పి శ్రీ అంజన్ కుమార్ యాదవ్, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ,బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ పూస రాజు పాల్గొన్నారు. వారితో పాటు లిబిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ ,ఆలయ ఈ ఓ లక్ష్మా రెడ్డి, పునర్నిర్మాణ కమిటీ ఛైర్మెన్ మర్రిషెట్టి నర్సింగ్ రావు, కమిటీ సభ్యులు, మరియు బిజెపి డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీని యర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్,%జర్% రాజు, సత్తి రెడ్డి, ప్రకాష్ యాదవ్, సురేష్,శ్రీనివాస్, ఆనంద్ రావు,అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని టి ఎన్ నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై బుధవారం జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దత్త సాయి నగర్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులతో కలిసి పాదయాత్ర చేయడం జరిగిందని, దత్త సాయి నగర్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యలను స్వయంగా పర్యటించి పరిశీలించడం జరిగిందని అన్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందని, దత్త సాయి నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, దత్త సాయి నగర్ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులు, టి ఎన్ నగర్ అధ్యక్షులు కప్పరి రమేష్, పేర్ల పోచయ్య చంద్రకళ శివరాములు మల్లేష్ శేఖర్ నరసింహ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మస్థల ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర సమితి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ధర్మస్థల ఘటన పై ప్రతి ఒక్కరు స్పందించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జాతీయ సహాయ కార్యదర్శి డాక్టర్ కె రజిని అన్నారు. బుధవారం హిమాయత్ నగర్ లోని మగ్దుమ్ భవన్ లో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సదా లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మహిళా సమాఖ్య జాతీయ సహాయ కార్యదర్శి డాక్టర్ కె. రజని మాట్లాడుతూ.. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంద అన్నారు. 1995 నుండి 2014 మధ్య అనేక మంది మహిళలు, చిన్నారుల మృతదేహాలు అక్కడ బలవంతంగా ఖననం చేయబడ్డాయని ఆ దారుణాలు చూడలేక తను అక్కడ నుండి పారిపోయి దూరంగా ఉన్నానని కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దారుణ ఘటనలో వంద మందికి పైగా హత్యకు గురయ్యారని చెప్పాడు .ఇన్ని నేరాలు జరిగిన క్రమంలో స్థానిక పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పసిగట్ట లేకపోయారు అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విచారణ స్వతంత్రంగా జరగాలని డిమాండ్ చేశారు . ఇందులో కొంతమంది పైన లైంగికదాడులు జరిగినట్టుగా ఫిర్యాదు చేసిన వ్యక్తి ఆరోపించారని అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ ప్రేమపావని %ూ%. ఛాయదేవి కృష్ణకుమారి పడాల నళిని ఐద్వ ఆశ లత, సోషల్ ఆక్టివిస్ట్ ఖలీదా పర్వీన్, పి ఓ డబ్ల్యు అనసూర్య, సి ఎం ఎస్ జ్యోతి, తిరుమల, సవిత లు పాల్గొని మాట్లాడారు.

## భారత ఎలక్ట్రానిక్స్ రంగం అభివృద్ధికి భారత్ జర్మనీ కీలక భాగస్వామ్యం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశాన్ని స్వయం సమృద్ధి గల ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రముగా మార్చే దిశగా మరో కీలకమైన ముందడుగు పడింది. హార్డ్‌వేర్ ఉత్పత్తులలో పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో స్థాపించబడిన ఇపిక్ ఫౌండేషన్ జర్మనీకి చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థ ఫ్రాన్హోఫర్ మైక్రోఎలక్ట్రానిక్స్ సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దేశీయంగా పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిని ఉద్దేశ్యంగా తీసుకుని, రెండు దేశాల సాంకేతిక నైపుణ్యాలను సమన్వయపరిచే ఈ భాగస్వామ్యం భారతదేశాన్ని ఆవిష్కరణలకు కేంద్రంగా మార్చే దిశగా దోహదపడనుంది. ఈ ఒప్పందంపై సంతకాలు నేడు న్యూఢిల్లీలోని భారత హాబిటాట్ కేంద్రంలో జరిగిన భారత్ జర్మనీ సెమికండక్టర్ పరిశ్రమపై మేధోమేళాలో చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు డాక్టర్ జి. సతీష్ రెడ్డి, ముఖ్య అతిథిగా ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ అదనపు కార్యదర్శి మరియు భారత సెమికండక్టర్ మిషన్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి అమితేష్ కుమార్ సిన్హా, వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే, ఎలక్ట్రానిక్స్ శాఖ సంయుక్త కార్యదర్శి సుశీల్ పాల్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రాన్హోఫర్ సంస్థ అనేక రంగాల్లో పరిశోధనలో ప్రపంచానికి విశ్వసనీయ భాగస్వామిగా నిలిచింది. ఈ సంస్థతో ఇపిక్ కలిసికట్టుగా పనిచేసి, మైక్రోఎలక్ట్రానిక్స్, సంజ్ఞాపిక పరికరాలు, కాంతి ఆధారిత పరికరాల తయారీ, అంతర్గత రూపకల్పన, నమ్మకదర్యాప్తు, పరీక్షలు తదితర కీలక రంగాలలో దేశీయ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయనున్నారు. ఈ సందర్భంగా ఇపిక్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ అజయ్ చౌధరి మాట్లాడుతూ "ప్రస్తుత దశలో దేశీయంగా పరిశోధన, తయారీ సామర్థ్యాలను పెంపొందించకుంటే స్వావలంబన సాధ్యం కాదు. మన యువతకు ఉన్న మేధస్సును సాంకేతిక రంగాల్లో వినియోగించేందుకు ఇలాంటి అంతర్జాతీయ భాగస్వామ్యాలు అవసరం. ఈ ఒప్పందం ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే మార్గం సుసాధ్యం అవుతుంది" అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా వినూత్న ఎలక్ట్రానిక్స్ కేంద్రాలను ఏర్పరచేందుకు వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించనున్నారు. పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు శిక్షణ, విదేశీ ప్రమాణాల అవగాహన కలిగించేందుకు కృషి జరుగుతుంది. పరిశ్రమల మద్దతుతో జరిగే పరిశోధనల ద్వారా విద్యా సంస్థలు మరియు పరిశ్రమల మధ్య సమన్వయం పెరిగేలా చూస్తారు. ఫ్రాన్హోఫర్ భారత ప్రతినిధి అనంది అయ్యర్ మాట్లాడుతూ "భారతదేశం మా కోసం కేవలం ఓ మార్కెట్ కాదు. ఇది సాంకేతిక పర్యావరణం కలిగిన భాగస్వామి. భారత్‌లో ఉన్న మేధస్సు, పరిశ్రమల ప్రాతిపదిక, విధాన ప్రోత్సాహం వంటి అంశాలు ప్రపంచ స్థాయిలో పోటీతత్వాన్ని అందించగలవు. ఈ భాగస్వామ్యం ద్వారా మేము స్వీయాభివృద్ధికి తోడ్పడతాము" అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా విస్తరిస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో, స్వదేశీ తయారీ, ఉత్పత్తుల ఎగుమతులపై దృష్టి పెట్టిన నేపథ్యంలో రూ. 520 వేల కోట్ల మార్కెట్ లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ దిశగా ఇపిక్ ఫౌండేషన్ ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి విధానాల రూపకల్పన, అమలు కార్యకలాపాల్లో భాగస్వామిగా పనిచేస్తోంది.

## ముమ్మరంగా రోడ్ సేఫ్టీ పనులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి వర్షాకాలం నేపథ్యంలో నగరంలో ఏర్పడుతున్న రోడ్డుపై గుంతలు (పాట్ హెూల్స్), క్యాచ్ పిట్స్, రోడ్ కటింగ్ మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి సారించింది. వర్షాల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలను నివారించేందుకు ఈ పనులను వేగంగా, సమర్థవంతంగా కొనసాగిస్తోంది. ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇప్పటి వరకు నగరంలో 10,110 పాట్ హెూల్స్ గుర్తించగా, వాటిలో 6,380 పాట్ హెూల్స్ మరమ్మత్తులు పూర్తయ్యాయి. గత రోజుతో పోలిస్తే, నిన్నటికి పూర్తైన 5,893 పాట్ హెూల్స్కు తోడు, నేడు 497 పాట్ హెూల్స్ మరమ్మతు చేయడం జరిగింది. అదే విధంగా, 296 క్యాచ్ పిట్స్ మరమ్మతు చేయడం జరిగింది. 92 క్యాచ్ పిట్ కవర్స్ను రీప్లేస్ చేశారు. 3 సెంట్రల్ మీడియన్ పనులు పూర్తి చేశారు. వర్షాకాలంలో ఈ పునరుద్ధరణ పనులు నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా ఉండేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగమని, జీహె చ్ఎంసీ విభాగాల మధ్య సమన్వయంతో వేగవంతంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.




## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి





రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 30 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ త్యాగరాజ ప్రభుత్వ కళాశాల ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ప్రముఖ వీణ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి అన్నారు. తాండవ లాస్య కూచిపూడి నాట్యాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యలక్ష్మి, ప్రముఖ టీవీ నటులు జ్యోతి రెడ్డి, రాగిణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండవ లాస్య కూచిపూడి నాట్యాలయం గత రెండు సంవత్సరాలుగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ బాబు, నాట్య గురువులు పద్మ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు తెరిస్తే దేశం , మూస్తే దైవం కనబడాలి!!



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : తన మాతృమూర్తి రాయపూడి ఆశాలత సమాజసేవకురాలని,మంచి వ్యాపారవేత్త అని తనయుడు నాగేంద్ర పేర్కొన్నారు. (ఎన్నారై)త్యాగ రాయగానసభలో మాతృవందనం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కళ్ళు తెరిస్తే దేశం కనబడాలని, కళ్ళుమూస్తే దేవుడు కనబడాలి-అనే తన మాతృమూర్తి ఆదర్శం తనకు స్ఫూర్తి అని నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి కళాకారులచే సాంస్కృతిక క్యాక్రమాలు, తెలంగాణ జానపదగీతాల గానం జోష్‌నింపాయి.

# ప్రగతిశీల సమాజం మౌలిక సదుపాయాలతో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుంది

- ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు - స్టార్ హాస్పిటల్స్ మైగేట్ భాగస్వామ్యంతో కమ్యూనిటీ-ఆధారిత మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య సంరక్షణ సేవలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒక ప్రగతిశీల సమాజం మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తుంది అని రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రి మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్ లోని ప్రమాణ హాల్‌లో స్టార్ సర్వీసెస్ ఆన్ మైగేట్' సేవల్ని ప్రారంభించింది.ఈ తరహా మొట్టమొదటి కార్యక్రమం, మైగేట్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా అధునాతన వైద్య సేవలను నేరుగా గేటెడ్ కమ్యూనిటీలకు తీసుకువస్తుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, స్టార్ హాస్పిటల్స్ ,మైగేట్ మధ్య ఈ భాగస్వామ్యం ఆరోగ్య సంరక్షణలో ఉన్న అంతరాలను తగ్గించడంలో సాంకేతికత యొక్క శక్తికి నిదర్శనం. ఇది తెలంగాణ డిజిటల్ ప్రజారోగ్యంలో అగ్రగామి గా నిలవడానికి కట్టుబడి ఉంది,ఈ చొరవ మిమ్మల్ని ఆ లక్ష్యానికి మరింత దగ్గర చేస్తుందని" అన్నారు. కమ్యూనిటీ-కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ ఇప్పుడు ఒక ఆకాంక్ష కాదు, అది ఒక అవసరం. ఈ చొరవ శేరిలింగంపల్లి, చుట్టుపక్కల నివాసితులు వారి రోజువారీ ఆరోగ్య ప్రయాణంలో మరింత సిద్ధంగా,సమాచారంతో మద్దతుతో ఉండేలా చేస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. మైగేట్ సహ-వ్యవస్థాపకుడు సీటీఓ రోహిత్ జిందాల్ మాట్లాడుతూ "మైగేట్‌లో, మేము కమ్యూనిటీలకు ప్రధానమైన రోజువారీ అనారోగ్య పరిష్కారాలతో సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం , ఆరోగ్యం అత్యంత ఆవశ్యకమైన వాటిలో ఒకటి. స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌తో మా భాగస్వామ్యం, ఆరోగ్యం కేవలం అత్యవసర అవసరం కాకుండా కమ్యూనిటీ జీవనంలో ఒక అంతర్భాగంగా మారేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ గూడపాటి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ మేడక్కర్ పాల్గొన్నారు.

# భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ ప్రారంభం

## దేశవ్యాప్తంగా 14 ప్రతిభావంతులైన స్టార్టప్ వ్యవస్థాపకులు పాల్గొన్న 12 రోజుల రెసిడెన్షియల్ యాక్సిలరేటర్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ ఆంత్రప్రెన్యూర్లను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతున్న డ్రేపర్ స్టార్టప్ హౌస్, భారతదేశంలో తొలిసారిగా డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ను హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభించింది. ఈ 12-రోజుల రెసిడెన్షియల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ దేశం నలుమూలల నుంచి వచ్చిన 14 మంది హై-పొటెన్షియల్ స్టార్టప్ వ్యవస్థాపకులను ఒకచోట చేర్చి, వారిని ప్రాక్టికల్ స్కిల్స్, మెంటారింగ్, గ్లోబల్ కనెక్టివిటీతో స్టార్టప్ మానసికతకు సిద్ధం చేస్తోంది. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా స్టార్టప్ వ్యవస్థాపకులకు ఉచిత భోజనం, నివాస సదుపాయం లభిస్తున్నది. అలాగే 100% ప్రైవేట్ ప్లేస్‌మెంట్ సపోర్ట్ను అందిస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్టార్టప్‌లు: మెడ్యుకోర్ , రియాక్ట్రైడ్ , సలాహ్ షాట్స్ , విన్సోనే ఏఐ , కుమ్మ , ఫైన్సాక్ , మ్యాక్రోకాస్మోస్ క్రియేషన్ , న్యూరాల్రాఫ్ట్ , బ్రిక్ పే , జాల్ట్స్ , అల్గోక్సియా , విజ్ .ఏఐ , లోహస్ స్టేయ్స్ ప్రవేట్ లిమిటెడ్ . ఈ కార్యక్రమానికి డెమో డే ముఖ్యాంశంగా నిలవనుంది. ఇది ఆగస్టు 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ హాజరుకానున్నారు. వారి సమక్షంలో స్టార్టప్‌లు పెట్టుబడిదారులు, మెంటర్లు మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్ నాయకుల ముందు తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి. ఈ సందర్భంగా డ్రేపర్ స్టార్టప్ హౌస్ హైదరాబాద్ డైరెక్టర్ చైతన్య మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో టాలెంట్ ఉన్నా, సరైన సమయంలో సరైన మద్దతు లేకపోవడం వల్ల వారు అంతర్జాతీయ స్థాయిలో తమ కంటె నామముండదు. డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ ఈ?లైను తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటైంది," అన్నారు. డ్రేపర్ స్టార్టప్ హౌస్ %-% కో-వర్కింగ్ మరియు కో-లివింగ్ కలిపిన మోడల్‌తో పనిచేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువ ఆంత్రప్రెన్యూర్స్‌కు వేదికగా మారుతోంది. ఇది ఒక కొత్త తరహా స్టార్టప్ హాబిటాట్, ఇక్కడ పని, నివాసం, అభ్యాసం అన్నీ ఒకేచోటే అందుబాటులో ఉంటాయి. డెమో డేలో పాల్గొనబోయే ఇతర ప్రముఖులు: ప్రాస్ హనుమా (నెక్స్ట్ యునికార్న్స్ వ ), సంజయ్ నెక్కంటి (ఫౌండర్ , ధ్రువ స్పేస్ ), విక్రాంత్ వర్షీ (సక్సీడ్ ఇండోవేషన్ ), డా. వినోద్ (లైఫ్ %డ% బిజినెస్ కోచ్ ), రత్నాకర్ సమవేదం (సీఈఓ , హైదరాబాద్ ఏంజిల్స్ ), మహాకాళి శ్రీనివాస్ రావు (ఫార్మర్ సీఈఓ , టీ -హబ్ ), వివేక్ వర్మ (అడ్వైజర్ , డ్రాపర్ స్టార్టప్ %ఎశీబంవ%) తదితరులు.

# బాక్స్ డ్రైన్ నిర్మాణంలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యత ప్రమాణాలతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన, జీహెచ్ఎంసీ డిఈ లౌక్య తో కలిసి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని సత్తిరెడ్డినగర్ కాలనీలో 1 కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూత నంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి యేటా వర్షాకాలంలో చిన్నపాటి వర్షాలకే ఇళ్ళ ముందుకు వరద నీరు, డ్రైనేజీ చేరి దుర్వాసనతో పాటు కాలనీ జలమయమై రాకపోకలకు అటు స్థానికులు,ఇటు వాహన దారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీ ప్రజల వినతిమేరకు వారి ఇబ్బందులను గుర్తించి జీహెచ్ఎంసీ నుంచి నిధులు తీసుకుని వచ్చి బాక్స్ డ్రైనేజీ పను లను చేపడుతున్నట్లు చెప్పారు. బాక్స్ డ్రైనే జీ నిర్మాణం పూర్తి అయితే కాలనీ ప్రజలకు వరద నీటి ముంపు సమస్య ఇక శాశ్వతంగా దూరమైనట్లేనన్నారు. ఈ పనులను తాను, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని కార్పొరేట ర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, ఉమేష్ సింగ్, కిషోర్ ఉదయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్,సత్తిరెడ్డి నగర్ కాలనీ అధ్య క్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హేమ రాములుగౌడ్, ప్రకాష్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయ ప్రసాద్ జయంతి సందర్భంగా అర్థవంతమైన సేవా కార్యక్రమం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జయ ప్రసాద్ జయంతిని పురస్కరించుకుని, ఆయన కుమార్తె కె. దివ్య ఆధ్వర్యంలో నవ్య నిర్మాణ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమం లోకహితానికి ఉదాహరణగా నిలిచింది. ఈ సందర్భంగా బేగంపేట బ్లైండ్ స్కూల్ మరియు వెస్ట్ మారేడ్‌పల్లి అనాథాశ్రమం లలో కలిపి 100 మందికి ఆహార పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో నవ్య నిర్మాణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు స్వప్న తో పాటు సభ్యులు శ్రవణ్, శైలేష్, సాయికిరణ్, పరమేష్, ఆకాశ్, పునీత్, సన్నీ, బీజేపీ సీనియర్ నేత అనంత లక్ష్మి, శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రోత్సహించారు. ఈ సేవా కార్యక్రమం గౌరవార్థంగా, జయ ప్రసాద్ సేవా మార్గాన్ని తలచుకుంటూ, బాధ్యతాయుత సమాజ నిర్మాణంలో యువత పోషించాల్సిన పాత్రను ప్రదర్శించింది.

## పోక్సో చట్టం కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాగ్ లింగంపల్లి, ముషీరాబాద్‌కు చెందిన 20 సంవత్సరాల వయస్సు గల నిందితుడు సలిమెడ వంశీకి రేప్, పోక్సో చట్టం కేసులో బుధవారం నాంపల్లి 7వ అదనపు సెషన్స్ కోర్టు జడ్జి అనిత నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించారు. ఈసందర్భంగా అడిషనల్ పిపి రామిరెడ్డి, సిడిఓ శ్రీనివాస్‌లను అభినందించారు.

## హైదరాబాద్‌లో బ్రిగేడ్ గ్రూప్‌కు రెండు కొత్త లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు



మాదాపూర్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా పేరొందిన రియల్ ఎస్టేట్ సంస్థ బ్రిగేడ్ గ్రూప్ హైదరాబాద్‌లో రెండు కొత్త రెసిడెన్షియల్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం మోతీ నగర్‌లో జాయింట్ డెవలప్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇప్పటికే విజయవంతంగా పూర్తైన "బ్రిగేడ్ సిటాడెల్" ప్రాజెక్టు స్ఫూర్తిగా, ఇప్పుడు "సిటాడెల్ 2" మరియు "సిటాడెల్ 3" పేరిట ఈ రెండు లగ్జరీ ప్రాజెక్టులను ప్రారంభిం చనుంది. ఈ రెండు ప్రాజెక్టుల కలిపిన అభివృద్ధి విస్తీర్ణం సుమారు పదిలక్షల చదరపు అడుగులు ఉండగా, వాటి ద్వారా తక్కువలో తక్కువ తొమ్మిది వందల డెబ్బై కోట్లకు మించిన ఆదాయం వచ్చే అవకాశముందని బ్రిగేడ్ గ్రూప్ అంచనా వేస్తోంది. ఈ ప్రాజెక్టులు దాదాపు పది ఎకరాల ప్రధాన స్థలంలో నిర్మించబోతుండగా, మొత్తం 405 లగ్జరీ నివాస యూనిట్లు అందుబాటులోకి రానున్నాయి. వినూత్నమైన డిజైన్, ఆధునిక వసతులు, జీవన నాణ్యతతో ఇవి ప్రీమియం సెగ్మెంట్‌కు చక్కటి ప్రతినిధిగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసూర్ మాట్లాడుతూ "హైదరాబాద్‌లో మా ప్రాజెక్టుల అభివృద్ధి మరింత స్థిరంగా, వ్యాపకంగా సాగుతోంది. ఇది మా దక్షిణ భారత మార్కెట్‌కి ఎంతో కీలకమైన దశ. మా లక్ష్యం అధిక నాణ్యత కలిగిన, గుర్తించదగిన లివింగ్ స్పేస్‌లను రూపకల్పన చేయడం. డిజైన్ తత్వం, నిర్మాణ నాణ్యత విషయంలో మేము ఎలాంటి రాజీకి పోం. ఈ ప్రాజెక్టులు హైదరాబాద్ స్కైలైన్ రూపును మలిచేలా ఉంటాయి" అని తెలిపారు.మోతీ నగర్ ప్రాంతం నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రో మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. ఇక్కడ భారీ స్థాయిలో నివాస ప్రాజెక్టులపై డిమాండ్ ఉండటంతో బ్రిగేడ్ గ్రూప్ తాజా నిర్ణయం మార్కెట్‌కు తగిన వ్యూహాత్మక స్పందనగా భావించబడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో లగ్జరీ హౌసింగ్‌కు పెరుగుతున్న ఆసక్తికి తగ్గట్టుగా ఈ ప్రాజెక్టులు ప్రాధాన్యత పొందనున్నాయి.

# స్వచ్ఛ తులిప్ ఇంటర్న్‌షిప్ ద్వారా యువతకు సాధికారత

● జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ● హెడ్ ఆఫీస్‌లో ఇంటర్న్‌లను సర్టిఫికెట్లతో సత్కరించిన మేయర్



హైదరాబాద్, జూలై 30, 2025:ఎస్బిఎం - యు2.0 కింద ప్రారంభించబడిన "స్వచ్ఛ తులిప్" ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా జిహెచ్ఎంసి యువతను పట్టణ పారిశుధ్యంలో చురుకుగా పాల్గొనేలా చేస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఇంటరన్ షిప్ పూర్తి చేసిన అప్రెంటిస్ లకు సర్టిఫికేట్ లను మేయర్ విజయలక్ష్మి అందించి అభినందించారు.ఏఐసిటి ఈ పోర్టల్ ద్వారా ఎనిమిది మంది ఇంటర్న్‌లను ఎంపిక చేసి జిహెచ్ఎంసి యొక్క ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య వ్యవస్థలలో నిర్మాణాత్మక శిక్షణ అందించామని చెప్పారు.ఫతుల్లగూడ సి డి వేస్ట్ ప్లాంట్, జవహర్‌నగర్ ఎమ్మెస్ డబ్ల్యు ఫెసిలిటీకి క్షేత్ర సందర్శనల ద్వారా వారు ఆచరణాత్మక అనుభవాన్ని పొందారన్నారు.శిక్షణ కాలంలో అప్రెంటిస్ లు ఘన వ్యర్థాలను వేరు చేయడం, నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధ అవగాహన , సమాజ పరిశుభ్రతను ప్రోత్సహించే ఐఈసి ప్రచారాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు. వ్యర్థాల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడానికి కార్యాచరణ సిఫార్సులతో కూడిన ప్రాజెక్ట్ నివేదికను ఇంటర్న్‌లు సమర్పించారని మేయర్ తెలిపారు.



# ప్రభుత్వ భూములను పరిరక్షించరూ....!

## ప్రజాప్రయోజనాలకు అవసరమైన స్థలాలు కేటాయించండి

## జిల్లా కలెక్టర్ మను చౌదరికి...ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి వాటిని ప్రజా ప్రయో జనాలకు వినియోగించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన, మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని అంతాయిపల్లి లోని కలెక్టరేట్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల సునీత రాము యాదవ్, చిన్నయాదవ్, హేమంత్ పటేల్, ఉష శ్రీ, సూర్యకుమారి, పర్వీన్ వివిధ కాలనీల వాసుల పాల్గొన్నారు.

# ఐఎఫ్‌బిలో ముగిసిన వర్క్ షాప్

## సర్టిఫికెట్లు ప్రదానం చేసిన డైరెక్టర్ వెంకట్ రెడ్డి



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : దూలపల్లి లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ సెంటర్లో "క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్ ఫారెస్ట్ నర్సరీ" అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (ఎం ఓ ఈ ఎఫ్ సి సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఐ ఎఫ్ బి డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి(ఐఎఫ్ఎస్) సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం తమ శిక్షణ తరగతుల్లో పాల్గొని అటవీ జాతి మొక్కలపై పూర్తి అవగాహన పెంచుకుంటున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు తాము సొంతంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అటవీ జాతి మొక్కలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాగితం, ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమలకు కలప అవసరం చాలా ఉందని ఇందుకోసం అత్యంత వేగంగా పెరిగే కలప జాతులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న అవసరాలకు ఐదు శాతం కూడా అడవుల నుంచి కలప అందడం లేదని కేవలం ఆగ్రో ఫారెస్ట్రీ మాత్రమే ఈ అవసరాన్ని తీర్చగలుగుతుందన్నారు. నేడు హర్యానా పంజాబ్ వంటి రాష్ట్రాలు కేవలం ఆగ్రో ఫారెస్ట్ ద్వారానే దేశం యొక్క అవసరాలను తీరుస్తున్న విషయాన్ని మన రైతులు గమనించాలన్నారు. తెలంగాణ భూములు అటవీ జాతి మొక్కలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, రైతులు ముందుకు వస్తే ఇక్కడే కలప ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందుకున్న రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ అటవీ జాతులు, పండ్ల మొక్కల పెంపకంలో తాము పొందిన శిక్షణ అత్యంత విలువైనదని హర్షం వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేస్తున్న సీనియర్ సైంటిస్టులతో తమకు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు నర్సరీ నిర్వహణ అంటు మొక్కల తయారీ, చీడపీడల నివారణ వంటి అంశాలపై అత్యుత్తమ శిక్షణను అందించారన్నారు. తమ వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భోజన వసతులతో పాటు ప్రయాణ చార్జీలు సైతం అందించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డాక్టర్ స్వప్నెందు పట్నాయక్, డాక్టర్ పంకజ్ సింగ్,డాక్టర్ కే.శివ ప్రసాద్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తనదైన బౌలింగ్ స్టైల్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన ధ్రువ

## 5 వికెట్స్ తీసి అరుదైన ఘనత



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హెచ్‌సీఏబి డివిజన్ క్రికెట్ పోటీలు నిర్వయించారు. హైదరా బాద్ యూనియన్‌తో జరిగిన హెచ్‌సీఏబి డివిజన్ 2 రోజుల లీగ్‌లలో ధ్రువ అద్వైత్ 5 వికెట్స్ తీసి అరుదైన ఘనత సాధించాడు. 14.3 ఓవర్స్ లో 5/24 తీసుకున్న ధ్రువ. హైదరాబాద్ యూనియన్ 80.3 ఓవర్లలో 190/10 స్కోరు చేసింది. ధ్రువ 5 వికెట్స్ తీసిన కారణంగా ఇంత తక్కువ స్కోర్ చేశారు. విజయ్ హనుమాన్ 68.2 ఓవర్లలో 191/7 స్కోరు చేసి విజయం సాధించింది. మ్యాచ్‌లో ధ్రువ అదరగొట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్ యూనియన్‌పై విజయ్ హనుమాన్ క్రికెట్ క్లబ్ ఘన విజయం!

# సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ పాదయాత్ర



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్థానిక సమస్య ల పరిష్కారం కోసం బుధవారం పలు కాలనీ లలో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యా దవ్ పాదయాత్ర చేశారు. మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతీనగర్, నెహ్రూనగర్ లలో , సెక్రటరీ సుధాకర్, ఏఈ మధురిమతో కలిసి పాదయాత్ర చేసి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, తమ కాలనీలో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కు వినతిపత్రం సమర్పించారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందిం చారు. కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించటం డివిజన్ ప్రథమ ఫౌరురాలుగా తన బాధ్యత అన్నారు. మీకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసు కుని రావాలన్నారు. మౌలాలి డివిజన్ అభి వృద్ధికి శ్రమిస్తున్న తనకు మీరు అందరూ మద్దతుగా నిలిస్తే, అభివృద్ధిలో మౌలాలి డివి జన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. మీ కాలనీల సమస్యల ను జీహెచ్ఎంసీ మేయర్, సంబంధిత అధికారు ల దృష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. అవసరమైతే మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సహకారంతో నిధులు తీసుకుని వచ్చి, మీ కాలనీలలో అభివృద్ధి పనులు చేప డతానని, మీ సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్, ఆయా కాలనీల ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు. కాలనీ ప్రెసిడెంట్ దర్శిరెడ్డి, నెహ్రూ నగర్ ప్రెసిడెంట్ మల్లికార్జు న ఇంకా కాలనీవాసులు పాల్గొన్నారు.శివ గౌడ్, శ్రీనివాస్ యాదవ్,వెంకటేష్, రమణ, ఒగ్గు మురళి పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి.నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఒత్తిడితోనే మానసిక క్షోభ...

**- 29 ఏళ్లలోపు వారిలోనూ మానసిక సమస్యలు**
**- ఒత్తిళ్లతో దురలవాట్లకు బానిసలవుతున్న వైనం**
**- సోషల్ మీడియా నుంచి బయటపడని విద్యార్థులు**

సిటీబ్యూరో, జూలై 30: – నగరానికి చెందిన వెంకటేష్ ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. ఇటీవల చదువుపై దృష్టి పెట్టక పోవడం, ఆహారం సరిగా తీసుకోకపోవడంతో తల్లిదండ్రులు మానసిక నిపుణులను ఆశ్రయించారు. అతనికి కౌన్సెలింగ్ చేయగా, ఎంత చదివినా మార్కులు రాకపోవడం, స్నేహితులకు ఎక్కువ మార్కులు రావడంతో వెంకటేష్ డిప్రెషన్ కు గురయినట్లు తేలింది.నేటి యువత అనేక కారణాలతో తీవ్రమైన మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. మానసిక వైద్య నిపుణులను సంప్రదిస్తున్న వారిలో యువతీ యువకులే ఎక్కువగా ఉంటున్నారు. డిప్రెష నకు గురవుతున్న వారు ఒక్కో మానసిక నిపుణుడి వద్దకు నెలకు 15 నుంచి 20 మంది వరకూ వస్తున్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. మన ఆలోచనలు.. ఆచరణలు అన్నీ మెదడుపైనే ఆధారపడి ఉంటాయి. కర్తవ్యాలను నెరవేర్చుకుంటూ లక్ష్యాలను చేరి ఆనందంగా జీవించేందుకు, ఇతర శారీరక అవయవాలతో పాటు మానసిక ఆరోగ్యం సం తృప్తికరంగా ఉండేలా చూడాలి. అయితే నేటి యువత డిప్రెషన్లో తీవ్రమైన మానసిక ఒత్తి ళ్లను ఎదుర్కొంటున్నట్లు ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

యువతలో పెరుగుతున్న డిప్రెషన్...

ప్రస్తుతం వయస్సు 14 నుంచి 25 మధ్య వారు ఎక్కువగా డిప్రెషన్కు గురవుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్న చిన్న కారణాలకే డిప్రెషన్కు లోనై ఆహారం సరిగా తీసుకోక పోవడం, దిగులుగా ఉండటం, చదువుపై దృష్టిపెట్టలేక పోతున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం యువతపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా పరీక్షల విషయంలో కూడా తీవ్రమైన ఒత్తిడికి గురవు తున్నట్లు వైద్య నిపుణులు చెపుతున్నారు.

మానసిక ఒత్తిళ్లకు కారణాలు ఇవీ...

– నాకంటే, పక్కవానికి ఎక్కువ మార్కులు వచ్చాయి. నేను ఎందుకు సాధించలేకపో యాను అని మానసిక ఆందోళనకు గురవు తున్న వారు ఎక్కువగా ఉంటున్నారు.

– తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి పిల్లలపై ప్రభావం చూపుతోంది. నాఫ్రెండ్ మంచి బైక్, ఖరీదైన సెల్ ఫోన్ వాడుతున్నాడు. నేను వాడలేక పోతున్నానే అని ఆందోళన చెందుతున్న వారు ఉన్నారు.

– సోషల్ మీడియా యువతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నేను పెట్టిన పోస్టింగ్కు ఎక్కువ లైకులు, కామెంట్లు రాలేదు. ఎవరూ షేర్ చేయలేదని డిప్రెషన్కు గురయ్యే వారూ ఉన్నారు. తనతో యువతులు ఎవరూ చాటింగ్ చేయడం లేదు. నాలో ఎక్కడ లోపం ఉంది అని ఆలోచిస్తూ డిప్రెషన్కు గురవుతున్నట్లు వైద్య నిపుణులు చెపుతు న్నారు.

సెల్ఫోన్, ఇంటర్నెట్, వీడియోగేమ్స్, సోషల్ నెట్వర్కింగ్ సైట్లు, బెట్టింగ్స్ వంటి వాటికి పిల్లలు విపరీతంగా బానిసలై చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ వ్యసనాలను కూడా మానసిక రుగ్మత లుగా గుర్తించి సకాలంలో మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలి.

– సెల్ఫీ పోస్టు చేసిన తర్వాత అంచనాలకు తగ్గట్టు లైక్స్ రాలేదని తీవ్ర అసహనానికి గురయ్యేవారు ఉన్నారు.

చిన్న విషయానికే ఆందోళన...

నేటి యువత ప్రతి ఆందోళనతో డిప్రెష నకు గురవుతున్నారు. నిజంగా దేనిని సీరియస్ గా తీసుకో వాలి, దేనిని లైట్గా గా తీసుకోవాలో తెలి యడం లేదు. దేనికి ఎంత వాల్యూ ఇవ్వాలి అన్న విచక్షణ ఉండటం లేదు. ఇం టర్మీడియెట్, పాఠశాల స్థాయిలో కేవలం సిలబస్ పూర్తి చేయడం, మార్కులు, ర్యాంకులు బట్టీ చదువులపైనే దృష్టి పెడుతున్నారు. విలువలు, జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడం ఎలా అనే అంశాలను తెలపడం లేదు. డిప్రెషన్కు సోషల్ మీడియా కూడా కారణమే.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు

**స్థానిక కొంపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాల కె5 బ్రాంచ్లో ఘనంగా జరిగిన "ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ" వేడుక**



హైదరాబాద్, మేజర్న్యూస్: విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని వేడుకలో భాగంగా కొంపల్లి-5 వ బ్రాంచ్ లో ఈ సంవత్సరం దిగ్విజయంగా విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించారు. కొంపల్లి జోన్ అసోసియేట్ ఏజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకులను ఎన్నుకోవడం, వాళ్ళని ప్రశంసించడం, వారికి నాయకత్వ లక్షణాలను పెంపొందించడం చాలా గర్వకారణమని,అది కేవలం శ్రీ చైతన్య పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక మైలురాయిగా పనిచేస్తుందని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులను ప్రగతి పతంలో నడిపించేందుకు అనుగుణంగా పాఠశాల స్థాయిలో వారి జీవితానికి దోహదపడే విధంగా, కృషి చేసే విధంగా ఉండాలని తెలియజేశారు. నాయకులుగా ఎన్నికైన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు ప్రగతి పథంలో నడిపిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొంపల్లి జోన్ ఏజీఎం జివి రమణ రావు,అసోసియేట్ ఏజీఎం శ్రీనివాస రావు పాఠశాల, ప్రిన్సిపల్ సాయి కృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు,కొంపల్లి జోన్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి,ప్రైమరీ జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ,డీన్ గోవింద్,వైస్ ప్రిన్సిపల్ మహేష్,ఐపిఎల్ ఇన్చార్జి సీతారాం,ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్, ఐకాన్ ఇన్చార్జి రాములు, సి బ్యాచ్ ఇంచార్జి బాలరాజు, ప్రైమరీ ఇన్చార్జ్ వాసవి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ, పాఠశాల ఏవో రాజేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మరియువిద్యార్థిని విద్యార్థులు పాల్గొని వేడుకని విజయవంతం చేశారు.

# ఈథేమ్స్ బి.బి.ఎ ప్రోగ్రామ్కు టైమ్స్ ర్యాంకింగ్లో టాప్ హానర్స్

**ఏ హైదరాబాద్ విద్యార్థుల్లో బి.బి.ఎ కి పెరుగుతున్న ఆదరణ**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్కు చెందిన ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ ఘన విజయాన్ని సాధించింది. టైమ్స్ బి.బి.ఎ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్ సర్వే 2025 ప్రకారం, ఈథేమ్స్ బి.బి.ఎ ప్రోగ్రాం రాష్ట్రంలో ప్లేస్మెంట్లలో నెంబర్ వన్గా, హైదరాబాద్లో ప్రైవేట్ బి.బి.ఎసంస్థలలో నెంబర్ 2గా నిలిచింది. జాతీయస్థాయిలో ఈ స్థానం 47వ ర్యాంక్.దేశ వ్యాప్తంగా బి.బి.ఎ కి డిమాండ్ వేగంగా పెరుగుతోంది. గత మూడు సంవత్సరాల్లో బి.బి.ఎ కోర్సు అభిమానం 35% పెరిగింది. ఎక్కువ మంది విద్యార్థులు ఇప్పుడు బి. టెక్ కు బదులుగా బి.బి.ఎ ను ఎంచుకుంటున్నారు. కారణం? మేనేజ్మెంట్ నైపుణ్యాలకు పెరుగు తున్న డిమాండ్. ఈథేమ్స్ చైర్మన్ కాళి ప్రసాద్ గదిరాజు మాట్లాడుతూ, "విద్య 'ఫ్యూచర్ రెడీ'గా ఉండాలన్న లక్ష్యంతో మా కోర్సులు రూపొందించబడ్డాయి. %హూూ (ుష్ట్రవశీతీు–ూజూజూశ్రీఱఓఫ్ఱశీఅ–ూతీుఖ్శ్ఱవ%) మోడల్ ద్వారా విద్యార్థులు పరిశ్రమకు సిద్ధమవుతు న్నారు," అన్నారు.ఇండస్ట్రీ భాగస్వామ్యాలు, కే .పి.జి.ఎం లాంటి సంస్థలతో కుదిరిన ఒప్పందాలు ఈథేమ్స్ విద్యా విధానాన్ని మరింత ప్రాక్టికల్గా, ట్రాన్స్ఫర్మేటివ్గా మార్చాయి. మహిళా నాయకత్వ అభివృద్ధిలోనూ ఈ ప్రోగ్రాం ముందంజలో ఉంది.ఈ విజయంతో బి.బి.ఎ విద్యకు ఉన్న గ్లోబల్ ప్రాముఖ్యతను మరోసారి ఈథేమ్స్ నిరూపించిందనీ కాలేజ్ నిర్వాహకులు పేర్కొన్నారు.

# అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు

**-టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ**



అమీర్ పేట,మేజర్ న్యూస్: అర్హులైన పేదలందరికీ తెలంగాణ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ విషయమై బుధవారం ఆమెమ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తోం దన్నారు.అంతేకాకుండా అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డు దక్కేందుకు చర్యలు తీసుకుంటోందని వివరించారు.ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలోనే కార్డుల మంజూరు చేస్తున్న విషయాన్ని నొక్కి చెప్పారు. కేవలం రేషన్ కార్డులు ఇవ్వడంతోనే ప్రభుత్వం సరిపెట్టడంలేదని, సన్న బియ్యం కూడా పంపిణి చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి పేదవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆలయాలలో వరుస దొంగతనాలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు



చందానగర్, మేజర్ న్యూస్ : చందానగర్, మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల దొంగల ముఠాను చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు.ఇటీవల చందానగర్, మియాపూర్ పోలీసు స్టేషన్ల పరిధిలోని మూడు దేవాలయాల్లో హుండీలను పగలగొట్టి అందులోని కానుకలను దొంగిలించారు. దీనిపై ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. గాజులరామారం రుడామేస్త్రి నగర్ కు చెందిన శు భమ్ సింగ్ (21), మహమ్మద్ అన్వర్ (21), దర్మేష్ కున్వర్ (20) ఆలయాలను టార్గెట్ గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వీరిలో శుభమ్ సింగ్, అన్వర్ లు సెంట్రింగ్ పనులు చేస్తుండగా, ధర్మేష్ కున్వర్ చదువుకుంటున్నాడు. జల్సాలకు అలవాటు పడిన వీరు ఆలయాల్లో చోరీలకు పాల్పడుతూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. వీరిని అదుపులోకి తీసుకున్న చందానగర్ పోలీసులు తమదైన శైలిలో విచారించగా చందానగర్ లోని గంగారం హనుమాన్ ఆలయంలో, హుడా కాలనీలోని సాయిబాబా దేవాలయంలో, మియాపూర్ పరిధిలోని శివాలయంలో దొంగతనాలు చేసినట్లు నిందితులు అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు పంపినట్లు మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా శ్రీ కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి, శ్యామ్ ఘంగాధర్ జన్మదిన వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శ్యామ్ గంగాధర్ రావు యాదవ్ 62వ జన్మదిన వేడుకలు బుధవారం వెల్ఫేర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ. ఎల్ రామయ్య, సంయుక్త కార్యదర్శి మురళీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాలయ్య, సినీ నిర్మాత తన్నీరు ప్రసాద్ రాజు, సుమన్, బ్రాహ్మ చారీ, నరేంద్రుల అమర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వైదేహినగర్ నార్త్ కాలనీ వాసుల కృతజ్ఞతలు

### కాలనీలో అభినందన సభలో ఎమ్మెల్యేను సత్కరించిన కాలనీ వాసులు

### అభివృద్ధి ప్రదాతకు పోగుల రాంబాబు అభినందన సత్కారం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదే హినగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి కృషి చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కి కాలనీ వాసులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు బుధవారం కాలనీలో ఎమ్మెల్యే దేవిరెడ్డికి అభినందన సభ ఏర్పాటు చేశారు. కాలనీలోని సాయిబాబా దేవాలయం వీధిలో డ్రైనేజీసమస్య, రహదారి సమస్య ఏండ్ల తరబడి తీవ్ర సమస్య గా ఉండేదని అలాంటి సమస్యతో పాటు కాలనీలోని రోడ్ నెంబర్ వన్‌లో చిన్న పిల్లల పార్కు, రోడ్ నెంబర్ 12లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు జిహెచ్ఎమ్‌సి ద్వారా నిధులు మంజూరు చేయించారని, సాయిబాబా గుడి రోడ్డులో శివాలయం నుండి సాయిబాబా గుడి వెనుక వైపు ఉన్న ఆర్చీ రోడ్డు వరకు సి సి రోడ్డు నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించి సిసిరోడ్డు నిర్మాణం నెల రోజుల్లో పూర్తి చేయించి అందరికి అందుబాటులోకి తెచ్చినందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డికి వైదేహినగర్ నార్త్ ఓనర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లపుడు అందజేస్తానని, 18 జి.ఓ ద్వారా చివరి ఇంటి యజమాని వరకు కన్వేయన్స్ డీడ్ ఇప్పించే బాధ్యత నాదేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీఇచ్చారు. 118 జివో ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఓపెన్ ప్లాట్స్ యజమానులకు జిహెచ్ఎమ్‌సి ద్వారా ఇంటి పర్మిషన్ తీసుకొని వివిధబ్యాంకుల ద్వారా వారు రుణాలు పొంది గృహప్రవేశాలు కూడా చేరుకోవడం జరిగిందన్నారు. జిఓ ద్వారా లబ్ది పొందిన యజమానులు మార్ట్ గేజ్ లోన్‌పొంది వారి పిల్లలను విదేశాలకు పంపడం, శుభకార్యాలు జరుపుకోవడం లాంటి కార్యక్రమాలతో ఆనందంగా ఉన్నారని ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు తెలిపారు. కాలనీ అభివృద్ధితో పాటు డివిజన్‌ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ఎమ్మెల్యేను సత్కరించుకోవడంతో పాటు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవడం మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, సుధాకర్ యాదవ్, లక్కరాజుప్రశాంత్, ముద్దగౌని సుమన్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, హనుమంతరావు, కాలనీ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు రాజేందర్‌రెడ్డి, నాగరాజు, రామనాథరెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, క్రిష్ణ, ప్రసాద్, ఆదిత్య, ప్రభాకర్, వేణుగోపాల్, ఈమని కృష్ణ, వెంకటేష్‌గౌడ్, చక్రధర్, రాజీవ్,రాములు, కాలనీ వాసులు ఎన్జీఓస్‌కాలనీ సభ్యులు వర్ధిని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరు కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు దన్యవాదాలు తెలిపారు.

# ఎస్‌కెడినగర్‌లో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపం బుధవారం ప్రారంభమయింది. ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు హాజరై కళ్యాణ మండపాన్ని ప్రారంబించారు. కాలనీలో కళ్యాణ మండపం ఏర్పాటు వల్ల ఎంతో మందికి ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఆలయ కమిటి వారు ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమని ఎమ్మెల్యే, కార్పోరేటర్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం చైర్మన్ సోమారెడ్డి కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్‌లు కృష్ణారావు, పోనుగోటి శ్రీధర్‌రావు, మహిళా నాయకురాలు ఇందిరారెడ్డి, కాలనీ ఉపాధ్యక్షులు రమణ,!టెంపుల్ సెక్రటరీ జానకిరామారావు, ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్‌రావు, సంక్షేమ సంఘం కన్వీనర్ పుల్లారెడ్డి, సభ్యులు కాంతారావు, వెంకటహరి, మురళి, రూపుల నాయక్, సుభాష్, సెట్టప్ప, రమేష్‌బాబు, కొండల్‌రెడ్డి, ప్రభాకర్, నారాయణ, ప్రభుజి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అరవింద్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు విషనవర్దన్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెవైఎం నాయకలు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ...

**- నాసిరక కూరగాయలు, భోజనం తయారు చేయడం పై సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం - విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు - ఎమ్మెల్యే కాలే యాదయ్య**





శంకర్పల్లి మేజర్ న్యూస్ (జులై 30) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నాసిరకం కూరగాయలు, విద్యార్థులకు నాసిరకంగా భోజనం తయారు చేయడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ, హాస్టల్లో, పాఠశాలలో విద్యార్థుల కోసం ఆలోచిస్తుంటే, సిబ్బంది మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. నాసిరకంగా కూరగాయలతో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తే వారు అనారోగ్యం పాలవుతారని, ఇలాంటి విషయాల పట్ల ఎవరి పైనా అయినా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలకు టీచర్లు కూడా సరిగ్గా రావడంలేదని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎవరికైనా ఇలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# కె.పి.హెచ్.బి. ఏడో ఫేస్‌లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆకస్మిక తనిఖీ



కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: ఆసియాలో అతిపెద్ద కానుగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నీ ఏడో పేస్ లో బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ కర్నన్ దోమల నివారణ, నిర్మాణ వ్యర్థాలు తరలింపు, సుందరీకరణ, రహదారులు గుంతలు మరమ్మతులు, డెంగ్యూ వ్యాధి చెందకుండా నివారణలు, (దోమలు) కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ శ్రీ సేవ ఎల్చావత్, సెవెంత్ పేస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అంజిబాబు (బాస్కెట్ బాల్ కోచ్) వి లక్ష్మీనారాయణ, బి హరిబాబు, అల్లం వెంకటేశ్వర్లు, అనిల్, పొడుగు అప్పారావు, మల్లేష్, కోట వెంకటరత్నం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్‌న్యూస్ః పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని మల్లన్న కాలనీలో ఓ యువకుడు రసాయనాల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ వర్మ(28) అనే వ్యక్తి గత మూడేళ్లుగా తెల్లాపూర్‌లో నివాసముంటూ ప్రైవేటు కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ గా పనిచేస్తున్నాడని, ఈ నెల 29న కళాశాలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి అతడి స్నేహితుడైన ప్రవీణ్ దగ్గరకు మల్లన్నకాలనీ దగ్గరలో ఉన్న తోటకు తన స్నేహితుడిని కలవడానికి శివ వర్మ వచ్చినట్లు తెలిపారు. శివ వర్మకు అనారోగ్య సమస్యలు ఉండటం వలన మానసిక ఆందోళన చెంది గడ్డి మందు తాగాడని, తోటలో పనిచేసే వారు ఇది గమనించి వెంటనే అతడిని శ్రీమేరు హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని, చికిత్స పొందుతూ బుధవారం 11:00 గంటలకు శివ వర్మ మృతిచెందినట్లు శ్రీమేరు హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ ధృవీకరించారని పోలీసులు తెలిపారు. కాగా మృతుడు శివ వర్మ పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం, పెప్పర గ్రామానికి చెందినట్లు పోలీసులు గుర్తించారు.

## నాగోల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా మహమ్మద్ ముక్బల్ జానీ






ఎల్బీనగర్ మేజర్ న్యూస్: నాగోల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా మహమ్మద్ మఖ్బూల్ జానీ బుధవారం బాధ్యతలు చేపట్టారు.

# మైనర్ బాలికకు విముక్తి కలిగించిన అధికారులు

**▶▶ 13యేండ్ల బాలికను వివాహం చేసుకున్న 40యేండ్ల వ్యక్తితో పాటు మైనర్ బాలికల తల్లి, పెళ్ళి సంబంధం చూసిన వ్యక్తి, పురోహితుడిపై కేసులు నమోదు**

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 30): ముక్కుపచ్చలారని 13 యేండ్ల మైనర్ బాలికతో 40యేండ్ల వ్యక్తికి వివాహం జరిపించిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ఎరంగారెడ్డి జిల్లా చేవెల్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ (40)తో నందిగామ మండలానికి చెందిన 13యేండ్ల మైనర్ బాలికతో ఈనెల 28న వివాహం జరిపించగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఈ విషయాన్ని మండల రెవెన్యూ, పోలసు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో వెంటనే స్పందించిన తహసీల్దార్ రాజేశ్వర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌లు రంగంలోకి దిగి మైనర్ బాలికను వివాహం చేసుకున్న శ్రీనివాస్‌గౌడ్, సదరు బాలిక తల్లి స్రవంతి, సంబంధం చూసిన పెంటయ్య అనే వ్యక్తితో పాటు వివాహం జరిపించిన పురోహితుడు కమ్మరి ఆంజనేయులుపై కేసులు నమోదు చేసి మైనర్ బాలికను రెస్క్యూహోంకు తరలించారు. మైనర్ బాలికకు విముక్తి కల్పించిన పోలీస్, రెవెన్యూశాఖల అధికారులకు మండల ప్రజలు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.